# అమ్మ

పి.వి.శేషారత్నం

నేటికి రే పాక తీరని ప్రశ్న
రేపటికి మరునా డొక ప్రశ్న
కాలమనే గాలానికి చిక్కి
తేలని ప్రశ్నలు ఎన్నెన్నో..."

రేడియోలో మధుర గాయని కంఠంలో విషాదం నుడులు తిరుగుతూ మనసును మరింత కలచివేస్తోంది.

బిగ్గరగా ఈ ప్రపంచం దద్దరిల్లిపోయేలా నవ్వాలనిపించింది కావేరమ్మకి. కానీ ఓపిక లేదు.

మనిషి దుఃఖంలోనూ, సుఖంలోనూ కూడా నవ్వుతాడు. శరీరానికి నొప్పి తెలును. బాధ తెలును. కాని హృదయానికి తెలిసేది గాయం.

అద్దాన్ని పగలగొడుతుంది శరీరం. పగిలిన ముక్కల్ని ఏరి అతుకు పెడుతుంది హృదయం.

ఏమిటీ అర్థంలేని ఆలోచనలు? కొన్నాళ్ళకి ఆలోచించేందుకు కూడా మనసుకి శక్తి నశిస్తుందేమో ! అప్పుడు తనకి శాశ్వత విముక్తి కలుగుతుందేమో !

"కావేరమ్మగారూ ! రెండో తారీకు వచ్చేసినాది. జీతం డబ్బులు అడుక్కురమ్మంది మా యమ్మ." పనిపిల్ల కిటికీలోంచి తొంగిచూసి తన నుద్దేశించే అంది.

"మా అబ్బాయి ఊరినుంచి రే పొస్తాడు. గిన్నెలన్నీ లోపల పెట్టావా?" కావేరమ్మ కంఠం గురగురలాడింది.

"ఏ టమ్మగోరూ ! ఉలకరు పలకరు. బాబుగారు డాకిటేరు కాడ కెల్లినట్టున్నారు. ఈ యమ్మ కిదేం మాయదారి రోగమో ! నోట్లో గుడగుడ తప్ప మాటే రాదు. ఇంతకంటె గోడ నయం." పనిపిల్ల వినుగ్గా మొహం చిట్లించి నణుగుతూ వెళ్ళిపోతోంది.

"ఏం టన్నావే గుంటా? నాకు మాయదారి రోగమా? నా కే రోగమూ లేదన్నారే డాక్టర్లు." మళ్ళీ గుడగుడ శబ్దం తప్ప మాట రాలేదు.

ఈమధ్య ఇదేవరస. తన కే రోగమూ లేదని ఎన్ని ఆస్పత్రులు తిరిగినా ఒకటే మాట. కన్నబిడ్డలు గుండె లవిసేలా ఏడుస్తూ ఎన్నో ఊర్లు తిప్పారు. డబ్బులు నీళ్ళలా ఖర్చయిపోయాయి తప్ప రోగం లేదంటారు డాక్టర్లు.

అక్కడికీ ఏడుకొండలవాడికి మొక్కుకుంది - గొంతు నొప్పి తగ్గితే దర్శనం చేసుకుంటాను స్వామీ అని. ఏంటో ఆ దేవుడికీ ఈ రోగం అంతుపట్టినట్టు లేదు.

"అదేదో కొత్త రోగం. దేశంలోకి వచ్చిందన్నారు అదేమోరా చంటీ !" - చిన్న కొడుకుతో ఆమధ్య కాస్త మాట్లాడే ఓపికున్న కాలంలో అంది.

"ఎయిడ్సా ! ఛీ ! నీ కెందు కొస్తుందమ్మా అలాంటి జబ్బు? దాని లక్షణాలే వేరు. అమ్మా అలాంటి ఆలోచనలేం పెట్టుకోకు. తెలుగు మందుకు లొంగని రోగం ఉండదు. అది వాడుతున్నావుగా, తప్పక తగ్గిపోతుం దమ్మా !"

ఆ నాలుగు మాటలకే నిండా పద్దెనిమిదేళ్ళు లేని చంటి కళ్ళు మంకెనపువ్వు లయ్యాయి.

"ఏడవకు నాన్నా ! ఉత్తినే అన్నాను. నా కే నొప్పీ లేదు, జబ్బూ లేదు." ఏడుపు ఆపుకుంది.

బిడ్డల్ని చూస్తే కడుపు తరుక్కుపోతోంది. ఆర్నెల్ల క్రితం పెద్దాడి పెళ్ళయిందన్న మాటేగాని వాడికి ఏకోశానా సుఖం లేదు.

ఎంత ఘనంగా చేసింది పెళ్ళి ! అప్పటికీ మాయదారి రోగం లేదు. కుందనపు బొమ్మలాంటి తన కోడల్ని చూసి అంత అసూయపడ్డారు. దూరం ఊళ్ళో తిండికి నానా ఇబ్బందీ పడుతున్నాడని ఏరికోరి కుందనపు బొమ్మని చేసింది. తను కూడా నాలుగు నెలలు భర్తతో కలసి పెద్దాడి కాపురం కళ్ళారా చూసి మురిసిపోవా లనుకుంది.

కానీ ఈ మాయదారి గొంతు నొప్పి దాపరించింది. మింగలేదు. కక్కలేదు. ఏదో మందు. కణతలు పగిలిపోయే బాధ - చెవుల్లో హోరు.

పెద్దపిల్లకి ఉత్తరం రాస్తే చంటిపిల్లాడితో పరిగెత్తుకొచ్చింది. మిగతా పిల్లలు కూడా చదువులకి సెలవు పెట్టి మరీ వచ్చారు.

పెద్దది మరీ బేల. కళ్ళు తెరిస్తే కావేరి. గొంతు విప్పితే గోదారి పొంగుకొస్తాయి. వచ్చింది మొదలు పసిపిల్లాడి ఆలనా పాలనా మానేసి తనని చుట్టేసి బావురుమంది. తనకీ ఆపుకోలేని దుఃఖ మొచ్చింది.

ఆయన కేకలేశారు. "ఏం జబ్బో తెలియకుండా అదేదో ప్రాణం పోయే జబ్బులా ఆ ఏడుపు లేమిట్రా?" అని.

ఆయ నో వెర్రిబాగుల - మనిషి. లౌక్యం తెలియని మనిషి. ఏదో ఇంత సంపాదించి ఆ కాస్తా తన చేతుల్లో పోసి దులుపుకోవడం తప్ప, అన్నెం పున్నెం తెలియదు. తన కేదైనా అయితే ఈ లోకంలో ఎలా బ్రతుకుతా రో-

"గొంతు వాపు చూసి కేన్సరేమోనని భయపడి ఆపరేషన్ చేయించుకోనంటోందే మీ అమ్మ !" - ఆయన కంఠంలో ఆవేదన.

"అమ్మో ఆ మాట అనకండి. ఆ పేరు వింటేనే నా గుండె ఆగిపోతుంది. అది వస్తే బ్రతకరని అందరూ చెప్పారే వేణీ !" అంది తను బేలగా.

వేణి ఉగ్రురాలైంది. "ఎవరమ్మా ఆ అన్నది? ఈ చుట్టుపక్కల వాళ్ళకి అసలు పనీ పాటు లేదు. కేన్సరైతే ఇలా ఉండదు. అయినా నాన్నా బయాప్సీ చేయిస్తే విషయం తెలిసిపోతుంది. అనుమానం తీరిపోతుంది. దాని కింత గాభరా ఎందుకు?" అభిమానంగానే మందలించింది వేణి.

అదుంటే తనకి ఎంతో ధైర్యం. ముప్పయ్యేళ్ళు వచ్చేదాకా ఈ సంసార భారం మోసి మోసి అలసిపోయింది. చివరికి తనే నచ్చజెప్పి దానికి పెళ్ళి చేసి ఓ జీవితం ఏర్పరచింది. లేకపోతే పిచ్చి పిచ్చి ఆదర్శాలతో, ఆశయాలతో ఈ కుటుంబం కోసం జీవితాన్ని బలి చేసుకుంటే తమకి పుట్టగతు లుంటాయా?

"నాన్నా ! మీ అల్లుడి కివాళే లెటర్ రాసి పడేస్తున్నాను. ఈ బయాప్సీ చేయించి కేన్సర్ కాదని అమ్మకి అనుమానం తీర్చిగాని నేను వెళ్ళను."

తనకి ఎంతో ధైర్యం వచ్చింది. నిజంగా అది పరుగుల కృష్ణవేణే. వారం రోజుల్లోగా తనకి ఆ బయాప్సీ చేయించి ఫలితం తెప్పించింది. పెద్దాడు, పెద్దది, చంటాడు, పొరుగూర్లో చదువుకుంటున్న భాస్కరం, నీల అంతా ఆ రిపోర్టు వచ్చేదాకా కాచుకుని ఉన్నారు.

తన మొక్కులు ఫలించి కాన్సర్ కాదన్నారు డాక్టర్లు. వేణి సంబరం అంత ఇంత కాదు. ఆ పిచ్చిదానికి సంబరంతో బావురుమని ఏడు పొచ్చేసింది.

పెద్దాడు సరేసరి. పిల్లలు, ఆయన అంతా కన్నీరు కారుస్తూనే సంబరపడ్డారు - మా అమ్మకి కేన్సర్ కాదని. అంతా కలసి తిరుపతి వెళ్ళి రావడం కూడా అయింది.

వేణి మాత్రం వెళ్ళిపోయే ముందు ఒక సలహా ఇచ్చింది - "ఒరేయ్ నానీ ! అమ్మనీ, నాన్ననీ ఈ పల్లెటూళ్ళో ఉంచితే ఇలా లేనిపోని భయాలే పెట్టుకుంటారు. ఇంకా వదినకి నువ్వున్న ఊరు ట్రాన్స్‌ఫర్ కాలేదు కదా ! నువ్వే వదిన ఉన్న ఊరుకి ట్రాన్స్‌ఫర్ చేయించుకో. అది ఎలాగూ పట్నం కనుక, అమ్మ ఆరోగ్యం అంతంతమాత్రమే కనుక, ఉభయతారకంగా ఉంటుంది."

"అదికాదే అమ్మలూ ! ఈ ఊరు వదిలితే నాకు తోచదే." తనూ ఆయనా వారించబోయారు.

పెద్దాడు పట్టుబట్టాడు. "వీళ్ళు రాకపోతే మేమే ఉద్యోగాలు మానేసి వచ్చేస్తాం."

"మేమూ చదువులు మానేసి ఇక్కడే ఉంటాం." చిన్నాళ్ళు కూడా పంతం పట్టారు. తమకి ఇక్కడికి రాక తప్పింది కాదు.

నట్టింట పల్లెటూళ్ళో దీపం పెట్టే దిక్కులేక ఆ ఇంటికి తాళం వేస్తూంటే తను మళ్ళీ ఆ ఇంట్లో అడుగు పెడుతుందా అనిపించింది.

అయినా ఏదో వాళ్ళ తృప్తికోసం ఓ నెల్లాళ్ళు ఉండి వచ్చేస్తే పోతుంది. తనకి ఏ జబ్బూ లేదుగా అనుకుంది. కాని ఈ ఆరు నెలలుగా తన ఆరోగ్యం మరింత క్షీణించింది. కొత్తలో ఇంగ్లీషు మందులకి ఏదో కాస్త సర్దుకున్నా గొంతు మరింత వాచి కాయ కాచింది. పళ్ళరసాలు కూడా దిగడం కష్టంగా ఉంది.

అక్కడికీ ఆ కాయ కరిగించాలని ఎంత డబ్బు తగలేసి ఎన్ని ఊళ్ళు తిరిగినా "జబ్బు లేదు. అదే తగ్గిపోతుంది" అన్న మాట తప్ప డాక్టర్లు మరో ముక్క మాట్లాడారు కాదు. ఒక్కరూ ఒక్క ఇంజక్షనూ చేసిన పాపాన పోలేదు.

"అమ్మా !"

కావేరమ్మ ఆలోచనల్లోంచి తేరుకుని కళ్ళెత్తి చూసింది. భాస్కరం వచ్చినట్టున్నాడు.

'ఎప్పు డొచ్చావురా కన్నా' అన్నట్టు చూసింది కావేరమ్మ. గుడికి వెళ్ళి వచ్చినట్టున్నాడు భాస్కరం.

"నీ పేర నువ్వు త్వరగా మా పాత అమ్మలా అవ్వాలని శివునికి అభిషేకం చేయించానమ్మా !"

చిన్న పొట్లం విప్పి విభూతి తల్లి నుదుట పెట్టి, అరటిపండు రవంత తీసి నోటికి అందీయబోయాడు.

'వద్దు' అన్నట్టు విలవిల్లాడుతూ చూసింది కావేరమ్మ. గొంతు లోపలికి ఏదైనా పోతే ప్రాణం పోయే నొప్పి.

"అమ్మా అద్దం కావాలా?" చంటాడు ఆత్రతగా అడిగాడు.

రోజూ అద్దంలో గొంతు చూసుకుంటూ కాయ కరిగిందో, లేదో తడిమి చూసుకోవడం అలవాటైపోయింది కావేరమ్మకి.

వద్దన్నట్టు తలూపింది.

"అమ్మా ! నాన్నగారు డాక్టర్ దగ్గరనుంచి మందు తెచ్చారా ఇవాళ?"

"'తాగలేనురా' అన్నట్టు చూసింది.

"తాగకపోతే నీ గొంతు నొప్పి ఎలా తగ్గుతుందమ్మా?" నీల ఆరిందిలా దెబ్బలాడింది.

"నిన్ను చూసి వారం రోజు లయిపోయిందిట. రోజూ నీకోసం నిద్రలో కలవరిస్తోందని మన వేణిని తీసుకుని అల్లుడు వస్తున్నాడే కావేరీ !" పుల్లల్లా అయిపోయిన కావేరమ్మ చేతుల్ని మృదువుగా నిమురుతూ అన్నారు సీతారామయ్యగారు.

'పెద్దాడు ఏడీ' - గుడగుడ శబ్దం వచ్చింది కావేరమ్మ కంఠంలో.

సైగలకి అలవాటుపడిపోయిన అందరికీ అర్థమైంది.

"శనివారం రేపు కదా. రేపు రాత్రికి వస్తాడమ్మా."

"పడుకో కావేరీ."

అంతా భోజనాలకి వెళ్తున్నారు వంటింట్లోకి.

## వెలుగురేఖ

ఊరంతా చీకటి సాలెగూడులా అల్లుకుంది.
ముడిచిన తెరలా వెలుగు కనుమరగైపోయింది.
కొన్ని జీవులు చీకట్లో నగ్నంగా నర్తిస్తున్నాయి.
అంద రిళ్ళలో దీపాలు చీకటిని వాటేసుకున్నాయి.

★ ★ ★

ఆ యింట్లో దీపం ఆ యిల్లాలికి తోడుగా వెలుగుతోంది.
గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె చూపులు
తలుపునిండా అద్దకంలా పరుచుకుంటున్నాయి.
వర్షపు జల్లుల్లా కురుస్తున్న కన్నీటిలో
పమిటకొంగు తడిసి ముద్దవుతోంది.
ముక్కు రంధ్రాలనుండి బుసలు కొడుతున్న
వేడి నిట్టూర్పులకు గదిలోని గాలి
ఉలికి ఉలికి పడుతోంది.

★ ★ ★

అంతలో ఏదో చప్పుడు
బ్రహ్మరాక్షసుడు నేలపై నడుస్తున్న చప్పుడు.
బండరాయి మీద బండరాయి పడినట్లుగా
మోగింది బండగొంతుక అరుపు.
ఎక్కడో పిడుగు పడింది.
ఆ శబ్దం దగ్గరై తలుపుమీద మోగింది.

★ ★ ★

భయం మీద పడ్డట్లు
చీకటి కౌగలించుకున్నట్లు
ఆమె గజగజలాడింది.
అంత భయంలోనూ నులివెచ్చని కోరిక
ఆమె పేగులో కదిలింది.
విషభాండంలో తీయని మధువులా
హృదయాన్ని తీయగా తడిపింది

★ ★ ★


ఒక్క రోజు భర్త మామూలుగా వస్తే ఎంత బాగుండును !
అనురాగంతో కౌగలించుకుంటే ఎంత బాగుండును !
అది కోరరాని కోరిక కానేకాదు !
కాని తన జీవితానికి అందని కోరిక అది.

★ ★ ★

ఎలుగుబంటిలా వచ్చి తాగిన మైకంలో తిట్టే
వినలేని తిట్లకు అంతమేలేదు.
చుట్టుపక్కల వారికి మెలకువ రాదా?
ఇంట్లోవారు వారించరేమి?
శరీరమంతా సమ్మెటపోటులు.
చిట్లిన శరీరం మోదుగులా నేల కూలింది.
ఆమెను చూసి పలకరించే దెవరు?
తోడుగా నిలిచే దెవరు? ఒక్క చిరుదీపం తప్ప.

★ ★ ★

మెలకువ వచ్చి కళ్ళు తెరచేటప్పటికి
విచ్చుకున్న వెలుగురేఖలు
తలుపు సందులోనుంచి దూసుకువచ్చి
ఆమెను వెచ్చగా తాకుతున్నాయి.
ఆమె మనసులో ఏవో కొత్త తలపులు.
తనకు శక్తి తానే
తన బతుకు చీకటికి బలి కాకూడదు !
గదిలో తనకు తోడుగా వెలిగిన
చిరుదీపం వైపు ఆశగా చూసింది.
తలుపు తీసి వెలుగులోకి నడిచింది. -డా. వాసా ప్రభావతి




"అమ్మా ! నువ్వు కూడా మా దగ్గర కూర్చుంటే మాకు గోరుముద్దలు పెట్టినట్టే ఉంటుందమ్మా" - చంటాడు గోలపెట్టాడు.

'లేవలేనురా' అన్నట్టు సైగ చేసింది కావేరమ్మ.

"రేపొ డాక్టర్ని అడిగేస్తాను. అటో ఇటో తేల్చేస్తాను. ఎన్నాళ్ళయినా అమ్మకి తగ్గకపోతే ఎలా? లేదా నేను చదువు మానేసి వచ్చేస్తాను."

చంటాడి ఆవేశానికీ, వెర్రి అభిమానానికీ కళ్ళు చెమర్చాయి కావేరమ్మకి.

"ఏడవకమ్మా, చదువు మాననులే. ఉత్తినే అన్నాను. నువ్వలా మంచంమీద ఉంటే ఏడుపొస్తోం దమ్మా. !" వెళ్ళిపోయాడు చంటి ఏడుస్తూనే.

ఏంటో ! రత్నాల్లాంటి పిల్లలు, ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో ! వాళ్ళంతా దగ్గర ఉంటే తనకి అనారోగ్యంగా ఉన్నా ఏ లోటూ అనిపించదు.

ఎల్లుండి సోమవారం అంతా మళ్ళీ ఎవరి పనుల్లోకి వాళ్ళు వెళ్ళిపోగానే ఒంటరితనం మొదలు. ఆయన డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి ఆ పూట మందుకోసం. తను ఆ నాలుగు గోడలూ చూసుకుంటూ, కదలలేక, నిర్జీవంగా ఆ మెత్తని పరుపుమీద అలా దూలాలు ఎన్నోసార్లు లెక్కపెడుతూ మళ్ళీ శనివారం దాకా ఎదురుచూడాలి. కోడలికి ఉద్యోగం. ఇటు తను. పాపం నోరెత్తకుండా చేస్తూ నతమత మవుతోంది. తనకే ఓపికుంటే అలా కష్టపడనిచ్చేదా?

పండగ వస్తే ఇల్లు తిరునాళ్ళలా ఉండేది. పిల్లల అల్లరితో పాలేళ్ళ అదలింపులతో, గొడ్డూ గోదా, పాడీ పంటలతో, సందడిగా వచ్చేపోయే చుట్టాలతో - ఎలా ఉండేది !

అదేమిటో, ఈ ఊ రొచ్చాకా ఒక్క చుట్టమూ రాలేదు. రక్తం పంచుకున్న చెల్లెలు కూడా చూడ్డానికి రాలేదు. దురాభారం. ఏం చేస్తారు?

చుట్టుపక్కల ఈ పట్నంలో ఇంతమంది ఉన్నా అందరిదీ తలో త్రోవ. పక్కింట్లో దొంగలు పడ్డా ఒక్కరూ తలుపులు తియ్యరు. హత్యలు జరిగినా ఉలకరు, పలకరు. పక్క వాటాలో అద్దెకున్న వాళ్ళు ఏనాడూ కాసేపు దగ్గర కూర్చుని ఆదరంగా మాట్లాడరు. తన కేదైనా అంటు రోగ మనుకుంటున్నారో ఏమిటో !

ఇదే తన ఊళ్ళో అయితేనా? ఈపాటికి తనని ఎంత ఆదరంగా చూసేవారు ! ఒక్క క్షణం విడిచిపెట్టేవారా ఊళ్ళో వాళ్ళు? పల్లెకి వెళ్ళిపోదామని ఎంత చెప్పినా ఆయన వినరు.

తన కెవరూ లోటు చెయ్యడం లేదు. కానీ ఇదొక బందిఖానా. భరించలేని ఒంటరితనం. దేనికోసమో అన్వేషణ. అంతా నిశ్శబ్దం. ఏదో నిరీక్షణ.

అన్వేషణ. నిరీక్షణలోంచి ఆశాకుసుమం. మళ్ళీ తను లేచి తలారా స్నానం చేసి, దీపారాధన చేసి, నిండు కుంకుమతో భగవంతుడిని కళ్ళారా చూసుకుంటూ - పిల్ల లందరికీ వెన్నముద్దలు తినిపిస్తూ, ఆయన బాగోగులు చూసుకుంటూ, వచ్చేపోయే అతిథి అభ్యాగతులతో తన స్వంత ఇంట్లో, నట్టింట తిరుగాడే అదృష్ట ఘడియ ఎప్పటికో?

"కావేరీ ! ఇవాళ పేపర్లో ఓ వార్త పడిందోయ్. ఎలాంటి మొండి రోగాలైనా కుదురుస్తున్న డాక్టరు గురించి రాశారు. పెద్దాడికి చెప్పి అమ్మలుతో కలసి నిన్ను తీసుకెళ్ళి చూపిస్తే బాగుంటుందేమో !" తన ముంగురులు సరిచేస్తూ అన్నా రాయన-

ఈ మూడు నెలలుగా ఈయన ఇదేవరస. కొంపదీసి మతిగాని చలించలేదు కదా అనిపిస్తుంది తనకి. ఆ వెర్రి ఆవేదన. ఆర్తి పేపర్ కటింగులు కళ్ళజోడు సరిచేసుకుని చూడటం చూస్తే కడుపులో పేగులు మెలితిప్పే బాధ. అన్నట్టు తన కడుపులో పేగు లెక్కడున్నాయి. ఇటు సెలైన్ పెడుతుంటే రోజూ వెంటనే మరో ద్వారంగుండా పోతోంటే భరించలేని నీరసం, బాధ. వద్దంటే వినరు. వాళ్ళ ఆత్రం వాళ్ళది.

పిచ్చి నాగన్నలు ! తనేమీ తినడంలేదు కదా, ఒకే రోజు రెండు సెలైన్‌లు ఇస్తే తనకి బలం వచ్చేసి తిరిగేస్తుందని ఆదుర్దా. కాని ఏదీ తనకి ఇమడడంలేదని వాళ్ళకి సైగలు చేసి కూడా చెప్పలేకపోతోంది కదా తను !

పోయిన కరెంటు వచ్చినట్టుంది. టేప్ రికార్డర్‌లో ఘంటసాల వారి భగవద్గీత వినిపిస్తోంది. తన కిష్టమని చిన్నాడు తను దాచుకున్న డబ్బుల్తో కొని మూడు నెలల క్రితం పట్టుకొచ్చాడు.

వీళ్ళ తాపత్రయం చూస్తుంటే ఏడు పొస్తోంది. తనకి వెంకటగిరి చీర ఇష్టమని ఆరు వందలు తగలేసి పెద్దాడు పండక్కి చీర కొన్నాడు. చంటిపిల్లాడితో నతమతమవుతూనే తన కిష్టమైన బొబ్బట్లు పండగనాడు హైరానపడుతూ చేసింది పెద్దది. తనకి మాచింగ్ లేమిటి కోడలు వెర్రిగాని? చీరకి తగ్గ జాకట్టు కుట్టి ఎర్రరంగు గాజులు వేసి, పండగనాడు తనకి మంచంమీదే స్నానం చేయించి, బొమ్మలా తయారుచేశారు కోడలూ, పిల్లలూ కలసి.

"మహాలక్ష్మిలా ఉన్నావే కావేరీ !" ఆయన సంబరం అంతా ఇంతా కాదు.

"మా అమ్మ కిష్టమైన వంటల్ని ఇవాళ అమ్మ ఎదురుగానే కూర్చుని భోజనం చేద్దాం. అమ్మ వాసనలు ఆస్వాదిస్తుంది." చిన్నది నీల తన ఎదురుగానే ఆ జబ్బు గదిలోనే అందరికీ వడ్డించింది.

తనకి భోరున ఏడుపు. ఓ పక్క తృప్తి. జబ్బు వాసనని భరిస్తూ బిడ్డలు నిగ్రహించుకుంటూ అసహ్యం లేకుండా ఎలా తింటున్నారో కదా !

టేప్ అయిపోయినట్టుంది. భగవద్గీత ఆగిపోయింది. అబ్బ చలి ! ఫాన్ వేసి మరిచిపోయినట్టున్నారు పిల్లలు. అన్నాలు తింటున్నారు కాబోలు. ఎలా పిలవడం? దుప్పటి తీసి కప్పుకుందామంటే తన చేతులు నీరసంతో కదలడంలేదు ఎంత ప్రయత్నించినా.

సూర్యుడు అస్తమించి చీకట్లు. ఈ గదిలో సూర్యాస్తమయాలు రెండూ ఒకటే తనకి. మనసులో ఆహ్లాదం స్థానంలో దిగులు, గుబులు, నిరాశ. అరికాళ్ళలోంచి పదునైన చలి ఒంట్లోకి ప్రవహిస్తోంది.

శరీరంలో అన్ని భాగాలూ ఉడిగిపోయినా ఈ మెదడు పని చేయడం మానదేం? అదే తనకి

## ఇవిగో! ఇవిగో! దివ్వెలు

ఇవిగో! ఇవిగో! దివ్వెలు!
ఇవిగివిగో దివ్వె లివియె!

దేవతలే భువిపై దిగి,
దీపావళి వేడుకలను
తిలకించగ నిలచినట్లు
తీర్చబడిన దివ్వె లివియె!

నరకాసురు గడతేర్చిన
తరుణీమణి సత్యవోలె,
దీప్తుల చిరునవ్వు లొలుకు
దివ్యమైన దివ్వె లివియె!

పారిజాత సుమముల వలె,
పసిపాపల నవ్వుల వలె,
తప్తకనక ధారల వలె
తళుకు లీను దివ్వె లివియె!

నలుదిశలను, దశదిశలను,
పలుదిశలను, దిశదిశలను
వెలుగుల జిలుగులను నింపి
విరాజిల్లు దివ్వె లివియె!

ఆర్.వి. చలపతి

శిక్షలా ఉంది. తనకి ఎంతో గాఢ నిద్ర వస్తే బాగుండును. అమ్మో ! నిద్రపోతే బిడ్డల్నీ అయన్నీ ఎలా చూడడం? మళ్ళీ రేపు అంతా వెళ్ళిపోతారు. ఎందుకో ఈ ఒంటరితనం భరించలేకపోతోంది. వాళ్ళంతా వెళ్ళిపోయాక - తన కేదైనా అయితే - ఆ శ్మశాన నిశ్శబ్దంలో మతి స్థిమితంలేక ఆయన అల్లల్లాడిపోతే? తన కట్టెను నిర్జీవమైన కళ్ళతో వెర్రిగా చూస్తూ ఆయన కకావికలైపోతే?

అబ్బ, ఈ ఆలోచనలు భరించలేకపోతోంది. ఎవరైనా తలగడ కింద నిద్రమాత్రలు తీసివేస్తే బాగుండును.

** ** **

జీవితం నిశ్శబ్దం నిండిన లేఖ. మహా భయంకరం. శూన్యానికి అంతం లేనట్టే నిశ్శబ్దానికీ లేదు.

ఆ కళ్ళు పూర్వంలాగే నిశ్శబ్దంతో నిండిపోయి ఉన్నాయి.

ఆరు నెలలుగా అదే నిగూఢ నిశ్శబ్దం. ఆ గొంతు మూడు నెలలుగా మూగబోయింది.

కావేరమ్మలో ప్రగాఢ నిశ్శబ్దం. అయితే అది ఛాయాచిత్రం. ఆ గదిలో కావేరమ్మ కన్నబిడ్డలు, మనవలు, భర్త ఉన్నా అలవికాని నిశ్శబ్దం.

సన్నగా ఓ మూలనుంచి వేణి ఏడుపు.

"నాన్నా ! అమ్మకి థ్రోట్ కేన్సరని తెలిసిన రోజున మనమంతా అంతగా ప్రపంచం బద్దలయేలా అమ్మకి తెలియకుండా ఏడ్చాం - ఈ రోజు మన కింత నిశ్శబ్దం ఎలా వచ్చింది నాన్నా?"

సీతారామయ్యగారు వేదాంతిలా నవ్వారు. "మనిషికి మృత్యు వెప్పుడు వస్తుందో తెలియడమంత ఘోరమైన శిక్ష మరొకటి లేదమ్మా. అందులో ఆత్మీయుల చావు. ఈ ఆరు నెలలుగా మనం మీ అమ్మని మృత్యువు ఏ క్షణాన కబళిస్తుందో, ఏ క్షణాన ఆ శరీరంలో చలనం ఆగిపోతుందో, ఏ క్షణాన ఆ గొంతు - కళ్ళు కదలికలు మనకి కనిపించవో అని, రాత్రింబవళ్ళు మహా దారుణమైన చిత్తక్షోభ ననుభవించాం. ఆమె ఇకముందు కనిపించదు. మన సేవలు, అభిమానం అందుకోలేదు - అని ఆత్రంతో ఆరు నెలలుగా అంత ఆదుర్దాపడ్డాం. తీరా ఎదురుచూడకూడని ఎదురైన క్షణంలో మనకి ఆశ - దుఃఖం - ఆవేదన - ఆర్తి - ఏదీ మిగల్లేదు. అందుకే మన కెవరికీ దుఃఖం రాలేదు. నిజానికి కేన్సరనే పదానికి మీ అమ్మకంటే ఎక్కువగా భయపడింది మనమేరా !"


"అమ్మ మాత్రం చాలా అదృష్టవంతురాలు నాన్నా ! తన మృత్యువు కేన్సరని అమ్మకి తెలియకూడదని మనం పడ్డ తాపత్రయం ఫలించింది. కేన్సరని తెలిస్తే అమ్మ గుండె. ఆ రోజునే ఆగిపోయి ఉండేది. మిగతా వాళ్ళ మాటెలాగున్నా మీ రింతకాలం అమ్మకి తెలీకుండా గుండె నిబ్బరంగా ఉండడం నా కిప్పటికీ ఆశ్చర్యమే !" పెద్ద కొడుకు నెమ్మదిగా అన్నాడు.

"ఏమో, నాకుమాత్రం అమ్మకు జబ్బు పేరు తెలియకపోవడం దురదృష్టమేమో అనిపిస్తోంది. తెలిస్తే తన కేమైనా కోరికలుంటే ఈ ఆరు నెలలలోనూ తీర్చుకునేది కదా !" డగ్గుత్తికతో అన్నాడు రెండోవాడు భాస్కరం.

"అమ్మకి మన స్వంత ఇంటికి వెళ్ళాలని మాత్రం ఎంతో అనిపించి ఉంటుంది." చిన్న కొడుకు శేఖర్ దిగులుగా అన్నాడు.

"ఆస్తికోసం అవస్థలు పడాల్సివస్తుందని మీలో ఎవరైనా సంతకాలు పెట్టేస్తే అమ్మకి అనుమాన మొచ్చి చావు తెలిసిపోతుందేమో అని రాత్రంబగళ్ళు మీ కలాంటి బుద్ధి కలగనివ్వకూడదని ఎన్నో దేవతలకు మొక్కుకున్నాను." వేణి కళ్ళు తుడుచుకుంది.

"ఏమైనా అమ్మ అదృష్టవంతురాలు. అమ్మ జబ్బు, చావు తెలిసి ఈ ఆర్నెల్లుగా మనం నరకం అనుభవించాం తప్ప, అమ్మ ప్రశాంతంగా ఉంది. చివరికి వారం మధ్యలో మనం ఎవరూ దగ్గరలేని రోజున చనిపోకుండా మనం అందరం ఉన్న



ఎన్.సి.యల్. ఇండస్ట్రీస్ లిమిటెడ్ రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్ – 500 001 ☎ 233637


ఆదివారం పోవడం - అదీ నిద్రలో. అమ్మకీ, మనకీ కూడా తృప్తి'' భాస్కరం అన్నాడు.

"అన్నయ్యా, నాన్నని ఓదార్చండి. మనం ఎవరం గమనించనేలేదు. లోపల అమ్మ గదిలోకి ఎప్పు డెళ్ళారో కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నారు.'' నీల పరిగెత్తుకొచ్చింది.

అందరి గుండెల్లోనూ రైళ్ళు పరుగెత్తాయి.

ఇంతసేపూ అమ్మ గురించి ఆలోచించారు తప్ప గంభీరంగా వేదాంతిలా కనబడే నాన్న దుఃఖాన్ని ఎవరూ ఊహించలేకపోయారు.

"మావయ్యగారూ ! అత్తయ్య లేని లోటును మీకు తీర్చలేకపోయినా మే మెవ్వరం మీకు



లోటు చెయ్యం.'' కోడలు విశాల అనునయంగా అంది మావగారితో.

సీతారామయ్యగారి దుఃఖానికి ఆనకట్ట లేదు. అదొక ప్రవాహంలా సాగిపోతోంది. అరగంట తరువాత ఆ వరద ఆగింది.

పిల్లలంత బ్రతిమాలాక గొంతు విప్పారు - "ఇతరులకు కష్టాల్నీ నష్టాల్నీ కలిగించని స్వార్థం పరార్థమే అవుతుంది. మీ అమ్మ అలాంటి స్వార్థపరురాలురా ! మీ కెవరికీ కష్టం కలిగించకూడదని నా దగ్గర ఒట్టు వేయించుకుంది. స్వంత ఇంట్లో పోవాలన్న కాంక్షను కూడా మీకోసం అణిచేసుకుంది.''

"అంటే?'' ప్రశ్నార్థకం.

మూడు నెల్ల క్రితమే మీ అమ్మ నన్ను నిలదీసింది. "ముప్ఫయి అయిదేళ్ళ మన అనుబంధాన్ని మీరు మోసం చేస్తారా? నాకేం జబ్బో చెప్పరూ? పిల్లలూ, మీరూ గుండె లవిసేలా నాకు తెలియకుండా భోరుమనడం నాకు తెలియ దనుకుంటున్నారా? నేను ఆడదాన్నండీ. అందునా అమ్మను. అమ్మకి బిడ్డల ఆకలి తెలిసినట్టే ఆక్రందనా తెలుస్తుంది. పసిబిడ్డ ఆకలిని, నిద్రను గుర్తించే అమ్మ వాళ్ళ ఆవేదనను గుర్తు పట్టలే దనుకుంటున్నారా? ఈ గొంతు క్రమంగా పూడుకుపోవడం చూస్తుంటే నా కేం జబ్బో తెలిసిపోయిందండీ ! ఇది తగ్గదని కూడా తెలుసు. కానీ బిడ్డల్లాగే మోసం చేస్తారా? ఈ గొంతు ఉన్నవాళ్ళూ మన గత వైభవాలను ఒడుదుగులన్నూ మీతో గుర్తు చేసుకుని, పంచుకునే అదృష్టం కలగనివ్వండి. స్టాంపు కాగితాలు రేపు తెస్తే నేను పోయాక ఎలాంటి ఇబ్బందీ పడకుండా సంతకాలు పెడతాను. నా చేయి కదలిక ఆగిపోయాక బిడ్డలు నా సంతకాలు లేక అవస్థపడడం ఆ పైలోకం నుంచి కూడా చూసి భరించలేను.

"రోజూ నా దగ్గర కొచ్చేముందు మంకెనపువ్వులాంటి మీ అందరి కళ్ళూ వాచిపోయి, ఉబ్బిపోయిన ముఖాలూ నాకు మీ అందరి రహస్యం ఎప్పుడో చెప్పేశాయి. నేను చాలా అదృష్టవంతురాలిని. తెలిస్తే నే నెక్కడ బాధపడతానో అని గుండెల్లో కొండంత బరువును మోస్తూ నాకోసం తాపత్రయపడే బిడ్డలు, భర్తలు ఎంతమంది కుంటారు?

"పనులు, చదువులు, ఉద్యోగాలు మానుకుని వారం వారం నా చుట్టూ పొద్దుతిరుగుడు పువ్వుల్లా తిరుగుతున్న వీళ్ళు న న్నింకా ఋణగ్రస్తుల్ని చేస్తున్నారు. వాళ్ళేనా ప్రేమించే బిడ్డలు? నా కెంత గుంభన ఉండాలి ! అందుకే నా చావు నాకు తెలిసినట్టు, నేను మీకు విల్లుపైన సంతకాలు పెట్టినట్టూ, నేను చనిపోయిన తరువాత గానీ చెప్పనని నామీద ఒట్టేయండి. నీల అమాయకురాలు. దాని పెళ్ళయేదాకా బాధ్యత మీదే. బంగారం మీ కప్పగించేసినట్టే. హమ్మయ్య ! నా కిప్పుడు ప్రశాంతంగా ఉంది. నేను చనిపోయే రోజు మాత్రం అందరూ దగ్గరుండేలా వరమివ్వమని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను'' - అందిరా మీ అమ్మ !

"మృత్యువు తెలిసిన మనిషిని చుట్టూ ఎందరున్నా భయంకరమైన ఒంటరితనం పీల్చి పిప్పిచేస్తుంది. అందుకే డాక్టర్ పెట్టిన గడువుకన్నా ముందే వెళ్ళిపోయింది మీ అమ్మ. ఏ ట్రీట్‌మెంట్‌కీ లొంగనంత ముదిరిపోయాక వ్యాధి తెలిసిన మనకంటే మీ అమ్మ దురదృష్టవంతురాలు. మీ అమ్మకి బ్రతుకంటే ఎంతో ఇష్టం. మే మిద్దరం మునిమనవల్ని కూడా కలసికట్టుగా ఆడించాలని కలలుగన్న దురదృష్టవంతులం.'' సీతారామయ్యగారి కంఠం ప్రవాహంలా ఎక్కడికో సాగిపోతోంది. చాలాకాలం తరువాత నిర్భయంగా - నిశ్శంకగా - నిరాఘాటంగా. ★